


- డా॥ ఆర్వే

బండి వదలి ఎద్దులకు మేతవేసి తలపాగాను తీసి బండరాయిపై వేసి కూర్చొని బీడీ అంటించాడు నారాయణ. బస్సు రాగానే బస్సులో నుండి ఓ సంచీ అందించాడు భూపతి. సంచీని బండిలో పెట్టి ఎద్దులు కట్టి బండి మళ్ళించాడు నారాయణ. భూపతి వెళ్ళి బండిలో పరచి వున్న పరుపుపై కూర్చున్నాడు గొడుగు పట్టుకొని. బండి బయల్దేరింది.

'నూకల లారీ వచ్చిందా?' సిగరెట్ వెలిగిస్తూ అడిగాడు భూపతి.

"రేతిరొచ్చిందప్పా" చెప్పాడు నారాయణ.

"ఎన్ని మూటలొచ్చినాయి" అడిగాడు భూపతి.

"రెండో నంబరువి, వదో నంబరువి, యిరవయ్యో నంబరువిమొత్తం నూట యిరవై మూటలు వచ్చినాయి" అన్నాడు నారాయణ.

"నర్దినారా"? అన్నాడు మరో చేతిలోకి గొడుగు మార్చుకుంటూ భూవతి.

"నర్దినాము. నేను అలి గాడు యిద్దరం కలిసి మూట మూటకు అయిదు కేజీలు తీసినాము ఆరు మూటలు ఎగట్రా అయినాయి" అన్నాడు నారాయణ.

"రేట్లేమేసినారు?" అడిగాడు భూవతి.

"బిల్లులు అన్ని అమ్మ సేతికిచ్చినా" అన్నాడు నారాయణ.

"నరే స్టోరు బియ్యాలు వచ్చినాయా" అన్నాడు భూవతి. "ఆఁ వచ్చినాయి. నీవు చెప్పినట్లు బీము నక్కిరి రేతిరి వన్నెండు గంట్లబ్బుడు బండి కెత్తితిమి.." నసిగాడు నారాయణ.

"చేర్చేస్తిరా?" అన్నాడు భూవతి.

"యాడ జేరిస్తిమి పెద్ద కంతయిపాయ. నంగమోల్లు వచ్చి పట్టుకుంద్రి.. ఎంత చెప్పినా యినలేదు. అయిదు మూట్లు మీము నాల్గు మూట్లు నక్కిరి అంత యమ్మార్వో స్వాధీనం చేసినారు". అన్నాడు నారాయణ.

"ఆ చంద్రిగానిదేనా యీ వనంత" అన్నాడు భూవతి. "నంగమోల్లు.. వూరి జనాలు అంత ఒగటయినారు. ఎవురనేకైతుంది" అన్నాడు నారాయణ. బండి వూరు చేరింది.

ముఖం కడుక్కొని మంచంపై కూర్చున్నాడు. భార్య శారదమ్మ కాఫీ అందించింది భూవతికి.

నారాయణ కాఫీ అందుకున్నాడు "యిద్దో ఏందో జాబొచ్చింది".. అంటూ శదమ్మ ఓ కవరు యిచ్చింది భూవతికి.

కళ్ళ జోడు వేసుకొని చదువుతున్న భూవతి మొఖం వఆలిపోయి ఉంది. "యాట్నుంటి నప్పా..మనాయవ్వ రాసినాడా" అన్నాడు నారాయణ.

"యమ్మార్వో ఆఫీసునుంచి. స్టోరు మనకు లేదు" అన్నాడు భారంగా నిట్టూరుస్తూ భూవతి.

"నిజంగా దేవుడున్నట్లే" అని మన

